అదాలత్‌తో సమస్యలు పరిష్కారం

కోట: విద్యుత్ అదాలత్‌తో సమస్యల పరిష్కారం అవుతాయని అధికారులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులు రామ్మోహన్ రావు, అంజనీకుమార్, ఈశ్వరమ్మ, ఈఈ ఇస్మాయిల్ అహ్మద్, ఏడీ వరప్రసాద్‌రెడ్డి, ఏఈలు సురేష్, మనోజ్ హాజరయ్యారు.

మందుల పిచికారీ

దక్కిలి: మండలంలోని డీవడ్డిపల్లె బీసీ హాస్టల్, దక్కిలి అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం దోమల నివారణకు మొలాథియన్ పిచికారి చేశారు. వైద్యాధికారి బిందు ప్రియాంక్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది శివరామకృష్ణయ్య, ఖాజా మస్తాన్, శైలజ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్లు సరఫరా

కలువాయి: జగనన్న విద్యాకానుక కిట్లను మండల స్టాక్ పాయింట్ నుంచి శుక్రవారం పాఠశాలలకు సరఫరా చేసినట్లు ఎంఈఓ బాలకృష్ణారెడ్డి తెలిపారు. కిట్ల సరఫరాకు వాహనాన్ని ఏర్పాటు చేసి, వాటిని తరలించినట్లు చెప్పారు.

లక్ష్యాలు పూర్తి చేయండి

సైదాపురం: ప్రభుత్వం నిర్దేశించి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి వసుమతి కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, శ్రీధర్, శ్రావణి పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యం పెంపునకు క్లస్టర్ ఏర్పాటు




ఉపకరణాలు అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, రాపూరులో మాట్లాడుతున్న నేదురుమల్లి

వెంకటగిరి: చేనేత కార్మికుల వృత్తి నైపుణ్యం పెంపుతోపాటు మరింత మందికి ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం రూ.1.63 కోట్లతో క్లస్టర్‌ను ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆరో వార్డులోని భావనారుషి చేనేత క్లస్టర్‌కు చెందిన 197 మంది లబ్ధిదారులకు లిఫ్టింగ్ మిషన్ లు, హుక్ జాకార్డ్, డబ్బా వైండింగ్ మిషన్‌లు, ఫ్రేమ్‌లూమ్స్‌లను శుక్రవారం ఆయన అందజేశారు. నేదురుమల్లి మాట్లాడుతూ ఈ ఏడాది వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం అమలు కార్యక్రమాన్ని వెంకటగిరిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఇటీవల మృతి చెందిన నేత కార్మికుడు పోతులూరికి ఎక్స్‌గ్రేషియా నగదు రూ.12 వేల చెక్కును మృతుని భార్య శ్రీలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పద్మ శాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీ బాబు, మహిళా విభా గం అధ్యక్షురాలు ధనియాల రాధమ్మ, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు ఎం జానకిరామ య్య, ఏంఏ నారాయణ, కేచంద్రశేఖర్‌రెడ్డి, జేనేత జౌళిశాఖ ఏడీ వెంకటరాం, మున్సిపల్ కమిషనర్ బీవీ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేయడమే ధ్యేయం

రాపూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా పనిచేయాలని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రాపూరు ఎంపీపీగా కుమ్మరిగుంట ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆమెను శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేస్తే ప్రజల కష్టాలు తొలుగుతాయన్నారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసన్న, బత్తిన పట్టాభిరామిరెడ్డి, చెన్ను తిరుపాల్‌రెడ్డి, పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, చిగురుపాటి ప్రసన్న, రవీంద్రారెడ్డి, నారాయణరెడ్డి, చెన్ను భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గౌరి, రామచంద్రయ్య, పెంచలరెడ్డి, బుజ్జిరెడ్డి, లక్ష్మి, సింధుజ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా ప్రభుత్వం

చిల్లకూరు: ముస్లింలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముస్లిం ముతవల్లీల సంఘం గూడూరు నియోజకవర్గ అధ్యక్షుడు మొబీన్‌బాషా తెలిపారు. మండలంలోని కడివేడులో ఉన్న మసీద్‌లో శుక్రవారం గ్రామంలోని ముస్లింలు, మసీద్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ముతవల్లీ సంఘం ఉపాధ్యక్షుడు షేక్ రహీంబాషా, కార్యదర్శి జిలానీ అహ్మద్, జాయింట్ కార్యదర్శి షేక్ గఫూర్‌బాషా, కాలేషా, జబ్బార్ మౌలానా, మజీద్ పాల్గొన్నారు.

రైల్వే ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం

గూడూరు: రైల్వే శాఖను ప్రైవేటీకరణ చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. ఆయన పార్టీ నాయకులతో కలసి గూడూరు రైల్వే జంక్షన్‌లో శుక్రవారం నిరసన తెలిపారు.







పర్సు చోరీ

నాయుడుపేటటౌన్: పట్టణంలోని అమరావతి హోటల్ సమీపంలో ఆపి ఉన్న కారులోని పర్సును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధితులు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితుల కథనం మేరకు.. ఒంగోలు పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలసి కారులో మదనపల్లెకు వెళుతూ మార్గం మధ్యలోని నాయుడుపేటలోని అమరావతి హోటల్ వద్ద కారు నిలిపారు. కొద్ది సేపటి తరువాత వారు కారు డోర్ తెరచి చూడగా అందులో ఉన్న పర్సును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు. పర్సులో సుమారు రూ12 వేలు నగదు, 8 గ్రాములు బంగారు నగలు, రెండు సెల్‌ఫోన్లు ఉన్నట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

ముగ్గురి అరెస్టు

నాయుడుపేటటౌన్: దారి కాచి ఓ వ్యక్తిపై దౌర్జన్యం చేసిన కేసులో ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని మేనకూరు సమీపంలో బైక్‌లో వస్తున్న భానుప్రకాష్ అనే వ్యక్తిపై దారి కాచి అడ్డుకుని దౌర్జన్యం చేసినట్లు బాధితుడు ఈ నెల 7వ తేదీ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న పట్టణానికి చెందిన మున్నా, బాబు, సాయి మనోజ్ అనే ముగ్గురిని గురువారం రాత్రి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.



